COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 14 అక్టోబరు, 2022.

## వరద బాధితులను ఆదుకోండి

**– సిపిఐ(యం) డిమాండ్**

ఎగువన కురుస్తున్న వర్షాల వలన అతలాకుతలమై గత మూడు రోజులుగా ఇబ్బందులు పడుతున్న అనంతపురం, కర్నూలు వరద బాధితులకు తక్షణ సహాయం అందించి ఆదుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వం ప్రకటించిన సహాయం ఏ మూలకూ సరిపోదు. ఇళ్ళు మునిగిపోయి దెబ్బతిన్న ప్రతి కుటుంబానికి రెండు నుండి 4 లక్షల వరకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నది. తక్షణ సాయంగా రు. 10,000/– ఇవ్వాలి.

వర్షాల వలన అనంతపురం నగరం లోతట్టు ప్రాంతాలు గత మూడు రోజులుగా మునిగిపోయినప్పటికీ అధికారులు సరిగ్గా స్పందించడం లేదు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ అధికారులు సమన్వయం చేసుకుంటూ సహాయ కార్యక్రమాలు జరపాలని కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కట్టడాలను, ఆక్రమణలను నిరోధించకపోవడంవల్లనే ఈ పరిస్థితి దాపురించడానికి కారణం. ప్రభుత్వం వెంటనే పునరావాస చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

వరదల వలన ఇంట్లో ఖరీదైన ఎలక్ట్రికల్ సామానుతోపాటు బియ్యం, ఇతర వస్తువులన్నీ మునిగి పాడైపోయాయి. ప్రభుత్వం ప్రకటించిన రెండు వేల రూపాయిలు, ఒక రోజు వంటసామాను ఏ మూలకూ సరిపోవు. వర్షాల వలన గత 4 రోజులుగా పనులు లేవు. కాబట్టి అద్దెకుంటున్న ప్రతి కుటుంబానికి రెండు లక్షలు, సొంత ఇళ్ళు ఉన్నవారికి 4 లక్షలు సహాయం అందించాలని సిపిఐ(యం) కోరుతున్నది.

అక్రమంగా కట్టిన కట్టడాలను తొలగించాలని నడిమి వంక దగ్గర నుండి తడకలేరు దాకా ఇరువైపులా సైడ్ వాల్ నిర్మించి, నడిమివంక పూడిక తీయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

కర్నూలు నగరానికి కూడా వరద ముప్పు పొంచి ఉన్నది. ఇప్పటికే వర్షాల వలన పత్తి, మిరప, ఉల్లి పంటల రైతులు నష్టపోయారు. నష్ట పోయిన రైతులకు క్రాప్ ఇన్సూరెన్సు ఇవ్వాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి